# నినాదం

నిఖార్సైన జర్నలిజం

హైదరాబాద్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి

శుక్రవారం, ఆగస్టు 14, 2026 పేజీలు : 8




## ఎంపీడీవో కార్యాలయంలో

# డ్రగ్స్ పై అవగాహన

**-డ్రగ్స్‌కు దూరంగా.. భవిష్యత్తుకు బాటగా ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా**

**కొల్చారం ఆగస్టు 13 (నినాదం) :** కొల్చారం మండల పరిధిలోని గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ సంస్కృతిక సారధి కల్చరల్ టీం ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం, ఏలినో, మానవ సంబంధాల, గంజాయి డ్రగ్స్, పరిసరాల పరిశుభ్రత రోడ్డు భద్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను పాటించవలసిన అంశాల గురించి కళా ప్రదర్శన నిర్వహించిన కళ బృందం సభ్యులు కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా ఆధ్వర్యంలో అవగాహన కల్పించిన కళా బృందం టీం సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణతో పాటు మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. ఓటీపీ, పిన్, సీవీవీ, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దనిసూచించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయం, యువత డ్రగ్స్‌కు దూరంగాఉండాలని సూచించారు. మరియు ముఖ్యంగా మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వివిధ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలు, విద్యార్థినుల్లో చైతన్యం కల్పిస్తున్నామని చెప్పారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా పోలీసులనుసంప్రదించాలని సూచించిన కళ బృందం సభ్యులు కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా కళాకారులు టీం లీడర్ కలంజలి రాజేష్, ముదిగొండ నర్సింలు, విరపత్తిని వెంకటేష్, యం భార్గవి, సడిమెల రాజమణి, నీరటి రవీందర్, అధికారులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి

**అదనపు కలెక్టర్ కిరణ్మయి**

**ఆమనగల్లు ఆగస్టు 13(నినాదం):** ఆమనగల్లు పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి గురువారం సాయంత్రం మున్సిపాలిటీ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి చైర్మన్ పత్యా నాయక్ వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచార్యులతో పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం ఆమనగల్లు యూపీఎస్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ కిరణ్మయి, మెప్మా





ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులకు -మిగతా 2లో

## "బద్లావ్ జరూరీ హై" మార్పు కావాలి

**చేవెళ్ల ఆగస్టు 13 (నినాదం):-** ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక బిజెపి పాలన నశించాలని సిపిఐ రాష్ట్ర సమితి, నియోజక వర్గం ఇంచార్జ్ రామస్వామి పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల -మిగతా 2లో



## దేశంలో రెండో హ్యాకర్ ఫ్యాబ్‌ను

# సెమీకండక్టర్ అభివృద్ధి

**మహీంద్రా యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహీంద్రా**

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం) :** భారతదేశంలో రెండో హ్యాకర్ ఫ్యాబ్ ను కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మహీంద్రా యూనివర్సిటీ లో ఓపెన్ సోర్స్ సెమీ కండక్టర్ ఫ్యాబ్రికేషన్ సదుపాయాన్ని ఏర్పాటు చేయుటకు సన్నద్ధమైందని మహీంద్రా యూనివర్సిటీ చైర్మన్ ఆనంద్ మహేంద్ర తెలిపారు. ఐ ఐ టి బాంబేలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటైన హ్యాకర్ ఫ్యాబ్ తర్వాత, మహీంద్రా యూనివర్సిటీ భారతదేశంలో రెండో హ్యాకర్ ఫ్యాబ్ ను, పూర్తిగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో, విద్యార్థుల నేతృత్వంలో నడిచే తొలి ఓపెన్-సోర్స్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ సదుపాయాన్ని ఏర్పాటు చేయనుంది. విద్యార్థులకు కీలకమైన ఫ్యాబ్రికేషన్ పరికరాల తయారీతో సహా సెమీకండక్టర్ తయారీపై ప్రత్యక్ష అనుభవాన్ని అందిస్తుంది. మహీంద్రా యూనివర్సిటీ గురువారం భారతదేశం లో రెండో హ్యాకర్ ఫ్యాబ్ ను ఏర్పాటు చేయనున్నట్లు -మిగతా 2లో



## సమస్యల పరిష్కారం కోసం

# డిప్యూటీ కమిషనర్‌కు వినతి

**రాజేంద్రనగర్, ఆగస్టు 13( నినాదం):** నార్సింగి సర్కిల్ పరిధిలోని మణికొండ డివిజన్‌లో నెలకొన్న పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ గురువారం నార్సింగి సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మణికొండలోని పలు కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వీధి దీపాల కొరత, ఇటీవల కురిసిన వర్షాలకు



దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు, మణికొండలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థల్లోని లోపాలను ఆయన వివరించారు. ఫిర్యాదులపై -మిగతా 2లో

### అభివృద్ధి పనుల్లో జాప్యం లేకుండా అధికారులు

## సమన్వయంతో పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి....** దుస్తులు అందజేసిన అనంతరం వారితో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాల వైపు అడుగులు వేయాలని సూచిం చారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో కీలకమని పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.తదుపరి ఆమనగల్లు సూర సముద్రాన్ని అదనపు కలెక్టర్ కిరణ్మయి పరిశీలించారు. చెరువులో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ నీటిమట్టం పరిసర ప్రాంతాల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.సుర సముద్రంలో నీటిమట్టం తగ్గకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.నీటి లీకేజీలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెరువు నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. చెరువు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీటి నిల్వ సామర్థ్యాన్ని కాపాడేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపడుతున్న అమృత్ జల్ మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు.పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని నిర్మాణ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.ట్యాంకు నిర్మాణం పూర్తయిన అనంతరం పట్టణంలోని ప్రతి ఇంటికీ సురక్షితమైన మంచినీరు అందేలా నీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ కిరణ్మయి సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పత్య,వైస్ చైర్ పర్సన్ గీత,మేనేజర్ ఆంజనేయులు,రామకృష్ణ, షర్ఫుద్దీన్,పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారం కోసం

## డిప్యూటీ కమిషనర్‌ను కలిసి వినతి

**మొదటి పేజీ తరువాయి....** సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి. సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి, సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని, మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ.. ప్రజలకు కనీస వసతులు కల్పించడంలో అలసత్వం వహించకూడదని పేర్కొన్నారు. నిత్యం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటిని పరిష్కరించే వరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా



**ములకలపల్లి, ఆగస్టు 13( నినాదం):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి హర్ ఘూర్ తిరంగ యాత్ర భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో హర్ ఘూర్ తిరంగా యాత్రలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యువత మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేత బుని భారీ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తిని చాటుతూ జాతీయ జెండాలతో నిర్వహించిన. ఈ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా సాగింది ప్రతి ఇంటిపై తీవరణ పతాకం ప్రతి హృదయంలో దేశభక్తి అనే నినాదంతో ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గుగులోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు దేశభక్తి భావంతో జాతీయ జెండాను గౌరవించాలని స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. హర్ ఘూర్ తిరంగా యాత్ర కార్యక్రమం ద్వారా ప్రతి ఇంట జాతీయ జెండా ఎగరేవేసి దేశా ఐక్యతను చాటాలని కోరారు విద్యార్థులు యువత పెద్ద ఎత్తున పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. దేశభక్తి నినాదంతో మండల కేంద్రం మర్మో గింది.

### దేశంలో రెండో హ్యాకర్ ఫ్యాబ్‌ను

# సెమీకండక్టర్ అభివృద్ధి

**మొదటి పేజీ తరువాయి...**
ప్రకటించింది. ఇది ఐ ఐ టి బాంబేలో విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటైన హ్యాకర్ ఫ్యాబ్ తర్వాత దేశంలో రెండోది కాగా, పూర్తిగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో, విద్యార్థుల నేతృత్వంలో నడిచే తొలి ఓపెన్-సోర్స్ సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ సదుపాయం కానుంది. ఈ కార్యక్రమం భారతదేశ సెమీకండక్టర్ లక్ష్యాలకు, ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు యూనివర్సిటీ అందిస్తున్న సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది.తక్కువ ఖర్చుతో కూడిన ఫ్యాబ్రికేషన్ పరికరాలను విద్యార్థులే రూపొందించి అభివృద్ధి చేసేలా ప్రోత్సహించడం ద్వారా సెమీకండక్టర్ తయారీ రంగంలో దేశీయ నైపుణ్యాలు, సాంకేతిక సామర్థ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఓపెన్-సోర్స్ హ్యాకర్ ఫ్యాబ్ నమూనా ఆధారంగా రూపొందుతున్న ఈ సదుపాయం విద్యార్థులకు సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్‌పై ప్రాక్టికల్ అనుభవాన్ని అందించడంతో పాటు వ్యూహాత్మకంగా కీలకమైన రంగంలో భారతదేశ ప్రతిభా వనరులను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.యూనివర్సిటీకి చెందిన బి టెక్ . ఐ యెన్ వి ఎల్ ఎస్ ఐ డిసైన్ టెక్నాలజీ ప్రోగ్రామ్ విద్యార్థుల నేతృత్వంలో హ్యాకర్ ఫ్యాబ్ పనిచేయనుంది. ఇందులో మాస్క్‌లెస్ ఫోటోలిథోగ్రఫీ సిస్టమ్, ఆర్ ఎఫ్ స్పట్టరింగ్ ఛాంబర్, స్పిన్ కోటర్, ట్యూబ్ ఫర్నేస్ వంటి కీలక సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్ పరికరాల తయారీపై ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఈ ప్రాక్టికల్ విధానం, బోధన, పరిశోధన కోసం క్లీన్‌రూమ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయాలన్న మహీంద్రా యూనివర్సిటీ ప్రణాళికలకు అనుసంధానంగా ఉంటుంది. దీని ద్వారా విద్యార్థులకు చిప్ డిజైన్‌తో పాటు ఫ్యాబ్రికేషన్‌పై కూడా ప్రత్యక్ష అవగాహన లభిస్తుంది.
మహీంద్రా గ్రూప్ చైర్మన్, మహీంద్రా యూనివర్సిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ, “ప్రతి గొప్ప భారతీయ ఆవిష్కరణ వెనుక, అది ఎలా పనిచేస్తుందో తెలుసుకోవడానికి దాన్ని విప్పి చూసిన ఒక వ్యక్తి ఉంటాడు. హ్యాకర్ ఫ్యాబ్ విద్యార్థులకు అదే చేయడానికి పూర్తి స్వేచ్ఛను ఇస్తుంది. తప్పులు చేయడానికి, వాటిని సరిదిద్దడానికి, మళ్లీ ప్రయత్నించడానికి ఎలాంటి అనుమతి అవసరం లేకుండా. ఇలా నిర్మించడంలో భయపడని ఒక తరాన్ని తీర్చిదిద్దవచ్చు. మహీంద్రా యూనివర్సిటీ నిర్మించడంలో సహాయపడాలని నేను కోరుకునే భారతదేశం ఇదే.” అని అన్నారు.
మహీంద్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. యజులు మెదురి మాట్లాడుతూ, “భారతదేశ సెమీకండక్టర్ లక్ష్యాలను సాధించడానికి డిజైన్‌తో పాటు ఫ్యాబ్రికేషన్‌పై కూడా ప్రాక్టికల్ అవగాహన ఉన్న ఇంజనీర్లు అవసరం. హ్యాకర్ ఫ్యాబ్ ద్వారా విద్యార్థులు ల్యాబ్‌లోనే పరికరాలను నిర్మించి, ఆలోచనలను పరీక్షించి, ఫ్యాబ్రికేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా అర్థం చేసుకుంటారు. మా వీ ఎల్ ఎస్ ఐ ప్రోగ్రామ్‌లు ప్రతిపాదిత క్లీన్‌రూమ్‌తో కలిసి, భారతదేశానికి పరిశ్రమ అవసరాలకు సిద్ధంగా ఉన్న సెమీకండక్టర్ ప్రతిభను అభివృద్ధి చేయడంపై మా దృష్టిని ఇది మరింత బలోపేతం చేస్తుంది.” అని తెలిపారు.
హ్యాకర్ ఫ్యాబ్ కేర్ ఫ్యాబ్ ను కార్నెజి మెలోన్ యూనివర్సిటీ లోని డిపార్ట్మెంట్ అఫ్ ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్ 2023లో ఓపెన్-సోర్స్ కార్యక్రమంగా ప్రారంభించింది. తక్కువ ఖర్చుతో విద్యార్థులే నిర్మించే పరికరాల ద్వారా సెమీకండక్టర్ మైక్రోఫ్యాబ్రికేషన్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం.
అనంతరం ఈ నమూనాను అంతర్జాతీయంగా, అలాగే భారతదేశంలోని పలు విద్యాసంస్థలు స్వీకరించాయి.ఐ ఐ టి బాంబే విద్యార్థులు ఆగస్టు 2025లో భారతదేశపు తొలి విద్యార్థుల నిర్మిత హ్యాకర్ ఫ్యాబ్ ను ప్రారంభించారు. సెమీకండక్టర్ తయారీలో ఉపయోగించే మాస్క్‌లెస్ లిథోగ్రఫీ, స్పిన్ కోటింగ్, స్పట్టరింగ్ ఫర్నేస్ సిస్టమ్స్ వంటి పరికరాల ప్రోటోటైప్‌లను వారు క్యాంపస్‌లోనే అభివృద్ధి చేశారు. దీని ద్వారా అండర్‌గ్రాడ్యుయేట్ ఇంజనీర్లకు సెమీకండక్టర్ ఫ్యాబ్‌లలో ఉపయోగించే ప్రక్రియలు, వ్యవస్థలపై ప్రాక్టికల్ అనుభవం లభించింది.సెమీకండక్టర్ విద్యలో మహీంద్రా యూనివర్సిటీ చేస్తున్న పెట్టుబడులను ఈ కార్యక్రమం మరింత విస్తరిస్తుంది. భారత ప్రభుత్వ సెమీకండక్టర్ ప్రాధాన్యతలకు అనుగుణంగా యూనివర్సిటీ 2023లో ఏం టెక్ వి ఎల్ ఎస్ ఐ ఎమ్ బే డెడ్ సిస్టం , అనంతరం 2024లో బి టెక్ వి ఎల్ ఎస్ ఐ డిసైన్ టెక్నాలజీ ప్రోగ్రామ్‌లను ప్రారంభించింది. విద్యార్థులకు సైనోప్సిస్, కాడెన్సు ఈ డి ఏ సూట్లు వంటి పరిశ్రమ ప్రమాణాల సాఫ్ట్‌వేర్ టూల్స్ ప్లాట్‌ఫారమ్‌లతో పాటు ఏ ఎమ్ డి సిలికాన్ లాబ్స్ నుంచి హార్డ్‌వేర్ సహకారం కూడా అందుబాటులో ఉంది.
హ్యాకర్ ఫ్యాబ్ ద్వారా మహీంద్రా యూనివర్సిటీ సెమీకండక్టర్ డిజైన్, ఫ్యాబ్రికేషన్ పరిశోధనలను మరింత దగ్గరగా అనుసంధానిస్తోంది. భారతదేశం తన దేశీయ సెమీకండక్టర్ సామర్థ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న నేపథ్యంలో, దేశ సాంకేతిక స్వావలంబనకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ప్రాక్టికల్ అనుభవం కలిగిన ఇంజనీర్లను తయారు చేయడంపై యూనివర్సిటీ తన దృష్టిని కొనసాగించనుందని వివరించారు.

# “బద్లావ్ జరూరీ హై” మార్పు కావాలి

**మొదటి పేజ తరువాయి..**
నియోజకవర్గం కౌన్సిల్ సమావేశము సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి కే రామస్వామి హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలలను నిరసించాలి అని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమితి పిలుపుమేరకు ఈనెల 17వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా యాత్ర కొనసాగుతుందని ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాలి. సార్వత్రిక విద్య ఆరోగ్యం అందుబాటులోకి తేవాలి మహిళా రిజర్వేషన్ తక్షణమే అమలు చేయాలి పంటలకు కనీసం మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి. కార్మికుల హక్కులను పరిరక్షించాలి పాలమూరు



రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి తక్షణమే పూర్తి చేయాలి. భూదాన్ భూములను కాపాడాలి, అన్యాక్రాంతమవుతున్న చెరువులు కుంటలను పరిరక్షించాలి, గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలి అని రంగారెడ్డి జిల్లా ప్రజా చైతన్య యాత్రలు జరుగుతున్నాయని ఈ ప్రజా చైతన్య యాత్ర17వ తేదీన చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రారంభం అవుతుందని ఈ ప్రజా చైతన్య యాత్ర ను ప్రారంభించడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూణంనేని సాంబశివరావు గారు హాజరవుతున్నారని అదేవిధంగా ప్రజా చైతన్య యాత్ర సభ ఉంటుందని ప్రజా చైతన్య యాత్ర సభను విజయవంతం చేయుటకు పార్టీ శ్రేణులు కార్మికులు కర్షకులు పార్టీ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా చైతన్య యాత్ర లో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు తదనంతరం ప్రజా చైతన్య యాత్రకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు వడ్ల మంజుల ఎండి మక్బూల్ ఎం సుధాకర్ గౌడ్ జై అంజయ్య నియోజకవర్గంలోని నాలుగు మండలాల పార్టీ కార్యదర్శులు ఏం సత్తిరెడ్డి పాలమాకుల శ్రీశైలం కే శ్రీనివాస్ సుధీర్ ఏఐటియుసి మండల అధ్యక్షుడు బాబురావు మరియు నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులు ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

## హుస్నాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**హుస్నాబాద్ ఆగస్టు 13 ( నినాదం);-** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా, మెయిన్ రోడ్డు మీదుగా మల్లె చెట్టు చౌరస్తా వరకు జాతీయ జెండాలతో ర్యాలీ కొనసాగింది. 'వందేమాతరం' అంటూ దేశభక్తి నినాదాలతో హుస్నాబాద్ పట్టణం మార్మోగింది. ఈ ర్యాలీలో విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మల్లె చెట్టు చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి వందేమాతరం నినాదాలు చేయడంతో పాటు జాతీయగీతాన్ని ఆలపించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుతో నిర్వహిస్తున్న తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ జాతీయ భావంతో ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన సోలిపేట సతీష్ రెడ్డి



**తొగుట ఆగస్టు 13( నినాదం ):** మండలంలోని లింగంపేట గ్రామ మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలుగూరి కర్ణాకర్ వాళ్ల తండ్రి రాజయ్య చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి. మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వారి కష్టసుఖాలతో పాలుపంచుకుంటానని తెలిపారు. వారితో పాటు లింగంపేట గ్రామ బీఆర్ఎస్ బూత్ అధ్యక్షులు సంకుర్తి లక్ష్మణ్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ సీనియర్ నాయకులు సంకుర్తి నర్సగౌడ్ , గొడుగు అంజయ్య , మాజీ ఏఎంసీ డైరెక్టర్ సయ్యద్ అమీర్ , మాజీ ఏఎంసీ డైరెక్టర్ మంగ యాదగిరి , లింగంపేట మాజీ సర్పంచ్ మంగ నర్సింలు , బీఆర్ఎస్ యువకులు సాన ప్రకాష్ ,సురంపల్లి రాజు బీ ఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగబోయిన మల్లేశం , తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామగ్రి పంపిణీ



**చేవెళ్ల ఆగస్టు 13( నినాదం):-** ఇక్కారెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సామాజిక కార్యకర్తలు గణపతి రాజు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. అలాగే అంగన్ వాడీ కేంద్రంలోని చిన్నారులకు పలకలు అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని పాఠశాల సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు..

# డాక్టర్స్ కాలనీలో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ



**ఎల్బీనగర్, ఆగస్ట్ 13,(నినాదం):** దేశ ప్రజల్లో జాతీయ భావాన్ని, యువతలో దేశభక్తిని పెంపొందించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి పిలుపునిచ్చారని రాష్ట్ర బీజేపీ కార్యదర్శి కొప్పు భాష తెలిపారు. గురువారం డాక్టర్స్ కాలనీ డివిజన్ లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు హార్ ఘర్ తిరంగా యాత్రలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకులు బాణాల ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. అత్యంత ఉత్సహంతో భరత్ మాతాకీ జై, వందేమాతరం అనే నినాదంతో ఈ ర్యాలీకి కొప్పు భాష ముఖ్యఅతిథిగా విచ్చేసి జెండా ఊపి కార్యక్రమం ప్రారంభించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మహేశ్వరం అసెంబ్లీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ యువతకు మార్గదర్శులు చేశారు. దేశభక్తి నినాదాలతో విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండా గొప్పతనాన్ని చాటారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, తిరంగా యాత్ర జిల్లా కో,కన్వీనర్ సతేల్లి శ్వేతా డాక్టర్స్ కాలనీ తిరంగా యాత్ర కన్వీనర్ ప్రేమ్ యాదవ్ కో కన్వీనర్ విజయ్ రెడ్డి, సీనియర్ బీజేపీ నాయకులు కాటం రాజు, సీనియర్ నాయకులు జంగయ్య ముదిరాజ్, డివిజన్ మాజీ అధ్యక్షులు సిద్దు ముదిరాజ్, నాయకులు ఎరన్న, వెంకటేష్, గోపి కృష్ణ, అశోక్ గౌడ్,సతేల్లి సాయి,వినోద్ పటేల్, ధనుష్ పటేల్, కృష్ణ, డాక్టర్స్ కాలనీ సభ్యులు నర్సింహ రెడ్డి, గంజి వెంకటేష్, సూర్యప్రకాష్, మహిపాల్, జెబికాలనీ సభ్యులు మాధవరెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# డివిజన్‌లో రైతులకు రూ.20 లక్షల పత్తి సాగు మిషన్ల పంపిణీ

**-రైతులకు 50 శాతం సబ్సిడీపై పురుగు మందుల పంపిణీ**



**ఆమనగల్లు, ఆగస్టు 13(నినాదం):** ఆమనగల్లు రైతు వేదికలో గురువారం కపాస్ కాంతి పథకం కింద ప్రత్తి సాగు చేస్తున్న రైతులకు 50 శాతం సబ్సిడీపై పురుగు మందులను పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి రైతులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమనగల్లు మండలంలో ఈ పథకం కింద 80 హెక్టార్లలో సాగు జరుగుతోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని పిలుపునిచ్చారు. పత్తి ఉత్పాదకత పెంపొందింపు మిషన్ 2026-2031లో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు డివిజన్ పరిధిలోని ఆమనగల్ మరియు మాడ్గుల మండలాల రైతులకు సుమారు రూ.20 లక్షల విలువైన యంత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.పత్తి సాగులో సాంకేతికతను జోడించి ఉత్పాదకతను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి, గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు ఎడిఏ శోభారాణి, వ్యవసాయ అధికారి శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు ఎఈఓలు నికిత , మీనాక్షి, భూదేవి, ప్రభావతి, ఆమనగల్లు మండల రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**-మన త్రివర్ణ పతాకం జాతీయ ఐక్యతకు స్ఫూర్తి -మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం**



**చేవెళ్ళ ఆగస్టు13( నినాదం):-** మన త్రివర్ణ పతాకం, మన జాతీయ గౌరవానికి ఐక్యతకు, దేశభక్తి స్ఫూర్తికి ప్రతీక అని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం గురువారం శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమాన్ని కన్వీనర్ బి. వీరేందర్, కో కన్వీనర్ ఆర్ వెంకట్ రాంరెడ్డి ఘనంగా నిర్వహించారు. స్థానిక వివేకానంద, చైతన్య, జాగృతి కళాశాలల విద్యార్థిని, విద్యార్థులతో బిజెపి నాయకులు కలిసి గెస్ట్ హౌస్ నుండి ప్రారంభమైన ర్యాలీ పురవీధుల గుండా జాతీయ జెండాలతో వందేమాతరం నినాదాలతో ప్రధాన చౌరస్తా వద్ద ముగిసింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు తమ సర్వస్వాన్ని త్యాగం చేసిన ఎందరో అమరవీరులను, స్వాతంత్ర్య సమరయోధులను గౌరవంగా స్మరించుకోవాలని గుర్తు చేశారు. చివరిగా అందరూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు బసగళ్ల రాములు గౌడ్, సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత, పరమేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, సురేష్, నరసింహారెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు వాటర్ బాటిళ్లు, బ్యాగుల పంపిణీ



**చేవెళ్ల, ఆగస్టు13( నినాదం):-** విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలనే సంకల్పంతో చేవెళ్ల మండల పరిధిలోని ఇక్కరెడ్డిగూడ గ్రామానికి చెందిన గణపతి చంద్రశేఖర్ రెడ్డి ఉదారత చాటుకు న్నారు. గ్రామంలోని పాఠశాల విద్యార్థుల కు బ్యాగులు, స్టీల్ (సిల్వర్) వాటర్ బాటిళ్లు, అలాగే అంగన్‌వాడీ చిన్నారుల కు పలకలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ... ప్లాస్టిక్ బాటిల్స్ వాడ కం వల్ల అనేక రకాల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, రోగాలు వస్తున్నాయని ఆయ న అన్నారు. ప్లాస్టిక్ బాటిల్స్ ఒకసారి వాడి పారేయాల్సిందే తప్ప, ప్రతిరోజూ వాడటం ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగి స్తుందన్నారు.బాధ్యతగల పౌరుడిగా విద్యార్థులందరూ నిత్యం ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ స్టీల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నట్లు ఆయన తెలి పారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వా లని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని చంద్ర శేఖర్ రెడ్డిని అభినందించారు.

## వందేమాతరం స్ఫూర్తితో
# యువత ముందుకు సాగాలి
### -చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం.




**చేవెళ్ల ఆగస్టు 13( నినాదం):-** జాతీయ గేయం 'వందేమాతరం' రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చేవెళ్లలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం నిర్వహించారు. పట్టణంలోని కేజీఆర్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సామాజిక సమరసత వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింద న్నారు. నేటి యువత దేశ చరిత్ర, సంస్కృతి, విలువలను తెలుసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు..యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యత, ఐక్యతా భావాలను పెంపొందించడమే సమ్మేళనం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఆర్ఎస్ఎస్ చేవెళ్ల ఖండ సంఘ చాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమత వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## మద్యం తాగి వాహనం నడిపితే పదివేలు జరిమానా



**కొల్చారం ఆగస్టు 13 ( నినాదం ):**
మద్యం తాగి వాహనాలు నడిపితే భారీ జరిమాణాలు చెల్లించాల్సిందేనని కొల్చారం ఎస్ఐ తెలిపారు.గురువారం నాడు కొల్చారం ఎస్ఐపి శ్రీ మహమ్మద్ మోహియుద్దీన్ గారి ఆధ్వర్యంలో కొల్చారం పోలీస్ వారు పోలీస్ స్టేషన్ ముందు గల ఎన్ హెచ్ 765ఀ రోడ్డుపై వెహికల్ చెకింగ్ నిర్వహించి తనిఖీలు చేయననేది మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు పరిచి మెదక్ కోర్టు నందు హాజరు పరచగా అట్టి వ్యక్తి తారా సింగ్ తండ్రి సూర్యకి,విక్రమ్ కుమార్ తండ్రి మనోహర్ రావుకి 10,000 జరిమానా విధించడమైనది.

## సమాజంలో బలమైన... కుటుంబాలకై బాటలు వేద్దాం
### -గో ఇండియా ట్రస్ట్ బోర్డు మెంబర్ విన్యాన్ ఐజాక్



**జవహర్ నగర్, ఆగస్టు 13 (నినాదం):** ఆధునిక కాలంలో కుటుంబాలు చిన్న పొరపాట్లకే జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని అవగాహనతోనే సమస్యలు దూరమవుతాయని సమాజంలో బలమైన కుటుంబాలకై బాటలు వేద్దామని గో ఇండియా ట్రస్ట్ బోర్డ్ మెంబర్ విన్యాన్ ఐజాక్ అన్నారు. జవహర్ నగర్ గబ్బిలాల పేటలో గో ఇండియా ట్రస్ట్ ఆధ్వర్యంలో బలమైన కుటుంబాలు అనే కార్యక్రమం పై గురువారం స్థానిక ప్రజలు విద్యార్థులతో కలిసి సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విన్యాన్ ఐజాక్ మాట్లాడుతూ చిన్నప్పటినుండే విద్యార్థులు మంచి సత్ప్రవర్తలతో మెలగాలని చదువుతూనే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మాధవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా స్ఫూర్తితో విద్యార్థుల తిరంగా ర్యాలీ



**ఎల్బీనగర్, ఆగస్ట్ 13,(నినాదం):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్ర మంలో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని లలితానగర్ కాలనీలో లోటస్ లాప్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. త్రివ ర్ణ పతాకాలను చేతబూనిన విద్యార్థులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సా హంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని విద్యార్థులు చాటిచెప్పారు. ఈ సందర్భం గా బద్దం ప్రేమ్ మాట్లాడుతూ.. త్రివర్ణ పతాకం కేవలం ఒక జెండా కాదని, అది దేశ గౌరవానికి, స్వాతంత్ర్య సమరయో ధుల త్యాగాలకు, భారతీయుల ఐక్యతకు ప్రతీక అని అన్నారు. దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహి స్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమ ంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. బీజేపీ డివిజన్ అధ్యక్షులు దాసరి జయప్ర కాష్, బీజేపీ నాయకులు శ్రీనివాస్, రాఘ వేంద్ర రెడ్డి, ప్రశాంత్, రఘునందన్ జోషి, వంశీ పాల్గొన్నారు.

# యువత దేశ ప్రగతిలో కీలకపాత్ర పోషించాలి

### -ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్ బాబు.
### -వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా యువజన అవగాహన సమావేశం



**చేవెళ్ల, ఆగస్టు 13( నినాదం):-** దేశభక్తి, జాతీయ సమైక్యత, మాతృభూమిపై గౌరవభావాన్ని పెంపొందించే "వందేమాతరం" గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా చేవెళ్లలో గురువారం యువజన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రామ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రమేష్ బాబు కొంతమంది విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. వందేమాతరం గీతం భారత స్వాతంత్ర్యోద్యమంలో పోషించిన చారిత్రక పాత్రను, యువతలో దేశభక్తి, జాతీయ ఐక్యత, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ సమత వెంకట్ రెడ్డి మన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం. రమేష్ బాబుకి భారతమాత చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భారతమాత చిత్రపటం అందుకోవడం దేశభక్తికి, మాతృభూమిపై గౌరవానికి ప్రతీకగా నిలిచింది..యువత దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషించాలని, దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలు మరియు సామాజిక సేవ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థుల పాల్గొనడం ద్వారా వారికి భారతదేశ చరిత్ర, జాతీయోద్యమ స్ఫూర్తి పౌర బాధ్యతలపై అవగాహన పెంపొందింది. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ స్పృహ, సామాజిక బాధ్యత సేవాభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమత దేవర వెంకటరెడ్డి, వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జైపాల్ రెడ్డి వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఘనంగా చీరల పంపిణీ



**రాజేంద్రనగర్, ఆగస్టు 13 (నినాదం ):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుక కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం గురువారం అత్యంత ఘనంగా జరిగింది. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మీశ్రీ, మణికొండ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న ఈ కానుకను అందుకోవడం పట్ల స్థానిక మహిళలు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. మహిళల ముఖాల్లో ఇలాంటి చిరునవ్వులు చూడటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాలాల నరేష్, లావణ్య, భాషీర్, శ్రవణ్, కుమార్, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు సావిత్రి, ఇంద్రాణిలతో పాటు , ఇందిరా మహిళా శక్తి ప్రతినిధులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2.5 కిలోల గంజాయి స్వాధీనం

### -ఇద్దరు నిందితుల అరెస్ట్




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 13(నినాదం):** ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ ఇనిస్పెక్టర్ అఫ్ పోలీస్ బి సత్యనారాయణ ఆధ్వర్యంలో విశ్వసనీయ సమాచారం మేరకు తేది 12. 08. 2026 న మీరఖాన్ పేట్ గ్రామ శివారు లోని ఎల్లమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, అనుమానస్ప దంగా నల్లరంగు బ్యాగు తో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోని తనిఖీ చేయగా వారి వద్ద 2.5కిలోల గంజాయి లభించింది. గంజాయి ని చిన్న చిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయించేందుకు ఉపయోగించే 50 చిన్న ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకు న్నారు. విచారణ లో నిందితులు గంజా యిని కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించేందుకు తీసుకువచ్చినట్లు వెల్ల డించారు. గంజాయి సరఫరా చేస్తున్న ఇతర వ్యక్తుల వివరాలపై కూడా దర్యాప్తు కొనసగుతుందని, ఈ ఘటన పై 1985 సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, నిందితులను కోర్టులో హాజరుపరచడం జరుగుతుందన్నారు.

# సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధుడు ఫైడల్ కాస్ట్రో

**-అమెరికా అగ్ర రాజ్యానికి కునుకులేకుండా పోరాడిన ధీరుడు**
**-అమెరికా బెదిరింపులకు మోకరిల్లుతున్న మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**
**-సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



**సంగారెడ్డి బ్యూరో, ఆగష్టు 13 (నినాదం):-** క్యూబా విప్లవ నేత, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధుడు ఫైడల్ కాస్ట్రో శతజయంతి సందర్భంగా ఈరోజు సంగారెడ్డిలో సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ కాస్ట్రో క్యూబా ప్రజలకే కాకుండా విశ్వ మానవాళికి చేసిన సేవలు, అందించిన స్ఫూర్తి అద్వితీయ మైనవన్నారు. అంతర్జాతీయ నేతగా, విశ్వమానవాళి సంక్షేమాన్ని కాంక్షించే మానవతా వాదిగా నిలిపాయి. సామ్రాజ్యవాద వ్యతిరేక స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలన్నారు. మన దేశంలోనూ మతోన్మాద శక్తుల రాజకీయ కుట్రలపై జెన్‌జి తరం తిరుగుబాటు చేస్తున్న ఈ సమయంలో ఇది మరింత అవసరమన్నారు. విద్యార్థి దశ నుండే ఆయన ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని ఎక్కుపెట్టాడనీ, క్యూబాలోని వనరులన్నిటిపై అమెరికా సామ్రాజ్యవాదులు పెత్తనం సాగిస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. ఈ దోపిడీ విధానాలపై పోరాట బావుటా ఎగురవేయడానికి కాస్ట్రో అనేక పోరాటాల్లో పాల్గొన్నాడు, నాయ కత్వం వహించాడన్నారు. అమెరికా సామ్రాజ్యవాదులను కాస్ట్రో ఎదిరించిన తీరు స్ఫూర్తిదాయకమన్నారు. క్యూబా విప్లవాన్ని నలిపేయడానికి అమెరికా చేయని ప్రయత్నం లేదనీ, క్యూబాపై అనేక ఆంక్షలు, అన్నిటికీ మించిన ఘోరం, ఫైడల్ కాస్ట్రోను చంపడానికి ఆయన జీవితకాలంలో ఆరువందలకు పైగా హత్యాయత్నాలు చేసిందన్నారు. వీటన్నిటినీ తట్టుకుని దేశాన్ని సోషలిస్టు మార్గంలో నడిపించిన ఆయన తెగువ నేటి తరానికి ఆదర్శమన్నారు. మన దేశంలో అమెరికా బెదిరింపులకు భయపడి దానిముందు అడుగడుగునా మోకరిల్లుతున్న తీరు సిగ్గు చేటన్నారు. మన దేశంపై పెత్తనం సాగించడానికి అమెరికా నేడు బరితెగించి చేస్తున్న ప్రయత్నాలను బలమైన పోరాటాలతో తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సింలు, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరి,రేవంత్, కృష్ణ, నాయకులు అశోక్,బాలరాజు, దత్తు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం మహేష్ డీలర్ లైసెన్స్ రద్దు చేయాలి

**-మాసాయిపేట మండలం వాళ్లకే లైసెన్స్ మంజూరు చేయాలి**
**-టీఎస్ ఎంఆర్పిఎస్ గుడ్డి కృష్ణ మాదిగ డిమాండ్**
**-యూరియా యాప్ రద్దు చేయాలని రైతుల విజ్ఞప్తి**





**వెల్దుర్తి, ఆగష్టు 13 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మాసాయిపేట మండలం కేంద్రంలో గ్రామస్తులు గురువారం స్థానిక అన్ని పార్టీల రాజకీయ నాయకులను ఆగ్రోస్ సేవా కేంద్రం వద్ద రైతులు రోడ్డుపై గుమ్మగుడి దుమ్మెత్తి పోశారు వాహనాల రాకపోకలు నిలిచిపోయి కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వరి నాట్లు వేసి నెలలు గడుస్తున్నా యూరియా అందుబాటులో లేకపోవడంతో నారు ఎదుగుదల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. యాప్ ద్వారా యూరియా బుక్ చేసుకునేలోపే ఒకరు 30 నిమిషాలు, ఒకరు ఒక నిమిషం, లోపే యాప్ మూసేస్తున్నారని ఆరోపణలు బూతు మాటలతో బిజెపిని రాజకీయ నాయకులను దుమ్మెత్తి ఆడుకున్నారు నిమిషాల్లోనే స్టాక్ అయిపోతుండటంతో చాలా మంది రైతులకు యూరియా దొరకడం లేదన్నారు. యూరియా షాపుల్లో ఎరువులను అందుబాటులో ఉంచి యాప్ విధానాన్ని రద్దు చేసి పాస్‌బుక్ ద్వారా రైతులకు యూరియా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గుడి కృష్ణ మాదిగ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం యజమాని మహేష్ ను నిలదీయగా సరిగా సమాధానం ఇవ్వకపోవడంతో ఇరుపక్షాల పార్టీలతో మాట్లాడి స్థానిక రైతులకు యూరియాని ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాసాయిపేట మండల కేంద్రంలో దుబ్బాక నియోజకవర్గంలోని చందాయిపేట గ్రామ నివాసి మాసాయిపేట మండలంలో ఆగ్రోస్ రైతు కేంద్రం ఎలా మంజూరు చేశారు వారి గ్రామం వారికే తెలిసిన వారికే యూరియాను ఇవ్వడం జరుగుతుంది అని ఆగ్రో రైతు సేవా కేంద్రం మహేష్ ను గట్టిగా నిలదీశారు అనంతరం చందాయిపేట గ్రామ నివాసి మహేష్ కు ఉన్న రైతు సేవా కేంద్రం లైసెన్సును వెంటనే రద్దు చేయాలని లేనిపక్షంలో రైతులతో పాటు టి ఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యచరణ ప్రకటించాల్సి వస్తుందని అన్నారు మాసాయిపేట మండలానికి చెందిన ఎంతోమంది నిరుద్యోగులు చదువుకున్న వారు ఉన్నారు వారికి లైసెన్సు మంజూరు చేయాలని ఇతని వెంటనే దుబ్బాక నియోజకవర్గం లో ఉన్న నివాసికి లైసెన్సు రద్దు చేయాలని టి ఎస్,ఎమ్మార్పీఎస్ గుడి కృష్ణ మాదిగ డిమాండ్ చేస్తున్నానని హెచ్చరించారు.

# కోదండరాంనగర్ కాలనీలో ఘనంగా బోనాలు



**ఎల్బీనగర్, ఆగస్ట్ 13,(నినాదం):** గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని శ్రీ కోదండరాంనగర్ కాలనీలో ఈ నెల 16న బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ కౌన్సిలర్ కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ తెలిపారు.బోనాల వేడుకలు 33వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించే అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమానికి మంత్రులు, పలువురు ప్రముఖులు హాజరుకానున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పాటు బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కందికంటి ప్రేమ్‌నాథ్ గౌడ్ కోరారు.

## టీయుడబ్ల్యూజే హెచ్
# నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



**వికారాబాద్, ఆగస్టు 13(నినాదం):** వికారాబాద్ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ హెచ్ 143 వికారాబాద్ నియోజకవర్గం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర నాయకులు ఆసిఫ్ హుస్సేన్, జిల్లా కన్వీనర్ రవీందర్, కో-కన్వీనర్లు జి. నర్సింలు, టి. ఆనంద్, సయ్యద్ జావీద్ పాషా, కే. సంతోష్ కుమార్, బి. రాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ జరిగింది. గౌరవ అధ్యక్షులుగా కె నర్సింలు, ఎల్. విశ్వనాథం, ఎం. నాగిరెడ్డి అధ్యక్షుడు: కే. గోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్: పి. అరుణ్ రెడ్డిలను ఎన్నున్నారు. ఉపాధ్యక్షుడు ఎం. అమరేందర్ ప్రధాన కార్యదర్శి: కె. సంతోష్ కుమార్, కోశాధికారి ఎం. వెంకటేష్, సంయుక్త కార్యదర్శులు వి రామకృష్ణాచారి, పి. అంజిలయ్య మీడియా ఇంచార్జీలు బి నర్సింలు, టి. నరేందర్, కార్యదర్శులు బి నర్సింలు (రాజు), షఫీ లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా కె. లాలయ్య, టి. జగన్, సందీప్ గుప్తా, ఎన్ అరుణ్, సి. విజయ్, ఎస్ శ్రీకాంత్ లను ఎన్నుకున్నారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఘనంగా బోనాల ఉత్సవాలు




**కొల్చారం, ఆగస్టు 13( నినాదం):** నేటి ఆధునిక యుగంలో మరిచిపోతున్న మన పండగలు,మన సంప్రదాయలను వచ్చే తరాలకు తెలియ చేయడానికే తెలంగాణా సంస్కృతికి,సంప్రదాయలకు అద్దం పట్టే బోనాల పండుగ ను కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ధరణి తెలిపారు. గురువారం నాడు కొల్చారం గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఆషాడ మాసం పురస్కరించుకుని బోనాల పండుగ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాద్యాయులు నెత్తిన బోనం ఎత్తి గ్రామ దేవతలైన దుర్గమ్మ, పోచమ్మ ఆలయాల వద్ద బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధరణి కుమారి మన్నే, ఉపాద్యాయులు వినోద, శుష్మ, ధనలక్ష్మి,, లక్ష్మి , లింగమై ,స్వరూప రాణి, రినా కుమారి, చంద్రకళ ధనలక్ష్మి,,జయాశీల,కల్యాణి పాల్గొన్నారు.

# కందవాడ గేటు వద్ద రోడ్డు ప్రమాదం.

**-ప్రైవేట్ బస్సును ఢీకొట్టిన స్విఫ్ట్ డిజైర్ కారు.**
**- పలువురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు**




**చేవెళ్ళ ఆగస్టు13( నినాదం):-** అతివేగంతో వచ్చిన ఓ కారు ప్రైవేట్ బస్సును బలంగా ఢీకొనడంతో పలువురు గాయపడ్డారు.స్థానికులు పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఒక ప్రైవేట్ కంపెనీ బస్సును, ఎదురుగా అతివేగంగా వస్తున్న మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు బలంగా ఢీకొట్టింది. కారు వేగం ఎక్కువగా ఉండటంతో ఈ ప్రమాదంలో కారు ముందరి భాగం తీవ్రంగా ధ్వంసమైంది.గాయపడిన వారిని ఆస్పత్రికి తరలింపు ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారికి గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సమీపంలోని స్థానిక ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు..